ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.17.01.2026 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజు మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటిస్తారు.
2. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నిర్వహిస్తున్న రెండో విడత సీఎం కప్ పోటీలు ఈ రోజు నుండి జరుగుతాయి.
3. సికింద్రాబాదును కార్పొరేషన్ చేయాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా నిర్వహిస్తున్న ర్యాలీని పోలీసులు అడ్డుకోవడం సరికాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు అన్నారు.
4. రాష్ట్రంలో పొడి వాతావరణం నెలకొంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది.

---------------------------

సీఎం పర్యటన:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మధ్యాహ్నం 2 గంటలకు మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటిస్తారు. జిల్లాలో 1284 కోట్ల రూపాయిలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. జడ్చర్ల మండలం చిట్టబోయిన పల్లిలో 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే ట్రిపుల్ ఐటీ బ్రాంచీ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి, సమస్యలపై వారితో చర్చిస్తారు. మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ పరిధిలో.... ఎం.వి.ఎస్. డిగ్రీ, పి.జి కళాశాలలో అదనపు తరగతి గదులకు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన చేస్తారు. కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన జన జాతర బహిరంగ సభలో ప్రసంగిస్తారు. వీటితో పాటు మున్సిపాలిటీలో **UIDF** నిధులతో చేపట్టనున్న డ్రయినేజీ, తాగు నీటి పనులకు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారు.

**-పీటీసీ, మహబూబ్ నగర్**

------------------------

**సీఎం కప్ Update :**

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నిర్వహిస్తున్న రెండో విడత సీఎం కప్ పోటీలు ఈ రోజు నుండి జరుగుతాయి. ఏఐ కాల్ సెంటర్, వెబ్‌సైట్, ఏఐ చాట్‌బాట్ ల ద్వారా క్రీడాకారులకు అప్డేట్స్ అందిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

**-ఎడిటర్/డెస్క్**

------------------------------

విప్- సీఎం కప్:

విద్యార్థి దశ నుంచే ప్రతిభగల క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చెప్పారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో సీఎం కప్ టార్చ్ ర్యాలీని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగర్వాల్, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి ఆయన ప్రారంభించారు. అంబేద్కర్ చౌక్ నుంచి నేతన్న విగ్రహం వరకు అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

**-పిటిసి, రాజన్న సిరిసిల్ల**

---------------------------

వి బి జీ-రామ్ జీ:

కేంద్ర ప్రభుత్వం దినసరి కూలీల కోసం ప్రవేశపెట్టిన 'వికసిత్ భారత్ గ్యారంటీ పర్ రోజ్  గార్ అండ్ ఆజీ వికా మిషన్' పథకం తమకెంతో ఉపయోగకరంగా ఉంటుందని  రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తికి  చెందిన దినసరి కూలీ రాంప్రసాద్ చెప్పారు. గతంలో 100 రోజులుగా ఉన్న పని దినాలను 125 రోజులకు పెంచడం ప్రతీ కూలికి లాభ దాయకమని మా ఆకాశవాణి ప్రతినిధితో అన్నారు.

**బైట్ - రాంప్రసాద్**

**-పిటిసి, రాజన్న సిరిసిల్ల**

------------------------

**కిషన్ రెడ్డి:**

భాగ్య రెడ్డి వర్మ జీవితం ఎంతో మందికి స్ఫూర్తినిచ్చిందనీ, వారి ప్రేరణతో ఇప్పటికీ ఎంతో మంది సామాజిక కార్యక్రమాలు చేబడుతున్నారనీ కేంద్ర మంత్రి G కిషన్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. సామాజిక మార్పు కోసం ప్రారంభించిన విద్యాసంస్థల్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. హైదరాబాద్  చాదర్ ఘాట్ భాగ్య మెమోరియల్ గర్ల్స్ హై స్కూల్ 83 వార్షికోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆది హిందూ సోషల్ సర్వీస్ లీగ్ ఆధ్వర్యంలో నడుస్తున్న భాగ్య మెమోరియల్ గర్ల్ హై స్కూల్ ఎన్నో సామజిక ఉద్యమాలకు వేదిక అని అన్నారు. స్వర్గీయ భాగ్య రెడ్డి వర్మ జీవిత చరిత్ర ఎంతో స్పూర్తి దాయకమని చెబుతూ, 20 వ శాతాబ్దపు తొలి ఏళ్ళలో సామాజిక ఉద్యమకారుడిగా సంఘసంస్కర్తగా ఎన్నో ఉద్యమాల్లో ఆయన్ పాల్గొన్నారనీ,  సామాజిక చైతన్యం కోసం పోరాడారనీ గుర్తు చేసుకున్నారు. అందులో భాగంగా పేద ప్రజలకు, మహిళలు విద్య అందించాలనే ఉద్దేశంతోనే అది హిందూ సోషల్ సర్వీస్ లీగ్ ను ప్రారంభించి పాఠశాలలను లను నెలకొల్పారన్నారు

**MSL**

-------------------------------

బీఆరెస్ ర్యాలీ:

సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడాలంటూ చేపట్టిన శాంతి ర్యాలీని పోలీసులు అడ్డుకోవడంపై బీఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారకరామారావు అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ర్యాలీలో పాల్గొంటున్న కార్పొరేటర్లను, కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు.

శాంతియుతంగా నిర్వహిస్తున్న ర్యాలీని పోలీసులు అడ్డుకోవడం సరికాదని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఐదు రోజుల క్రితమే ర్యాలీ కోసం అనుమతి కోరగా, గత రాత్రి 10 దాటిన తర్వాత అనుమతి నిరాకరించారని ఆరోపించారు. కోర్టును ఆశ్రయించి అనుమతి తెచ్చుకునే అవకాశం కూడా లేకుండా ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**-పీటీసీ, హైదరాబాద్**

-----------------------------------

**మంత్రి-కేవిఆర్:**

నల్లగొండ పట్టణాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపి రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతామని రోడ్లు భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. పట్టణంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన అనంతరం మంత్రి మాట్లాడుతూ... తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించి, నల్లగొండను క్లీన్ సిటీగా మార్చే ప్రణాళికలో భాగంగా... 2 కోట్ల రూపాయల వ్యయంతో 24 గంటలు తాగు నీటి సరఫరా పనులకు శంకుస్థాపన చేసినట్లు, శివారు ప్రాంతాలకు సీసీ రోడ్ల నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. శ్మశాన వాటికల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు.

**-పీటీసీ, నల్గొండ**

-------------------------

**వాహన రద్దీ:**

సంక్రాంతి సెలవులు ముగించుకొని ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్ కు వచ్చే వాహనాలకు దారి మళ్లింపు ఏర్పాట్లు చేసినట్లు నల్లగొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ తెలిపారు. హైద్రాబాద్- విజయవాడ జాతీయ రహదారి- 65 పై నల్లగొండ జిల్లా చిట్యాల ఫ్లై ఓవర్ నిర్మాణ

పనులు జరుగుతున్నందున, ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా వాహనాలకు డైవర్షన్లు ఉన్నాయని, వాటిని గమనిస్తూ సురక్షిత ప్రయాణం కొనసాగించాలని చెప్పారు. విజయవాడ నుంచి వచ్చే భారీ వాహనాలు కోదాడ- మాల్ మీదుగా హైదరాబాద్‌కు మళ్లిస్తున్నారు. చౌటుప్పల్ వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడితే చిట్యాల నుంచి భువనగిరి మీదుగా వాహనాలను దారిమళ్లించనున్నారు. డ్రోన్ కెమెరాలు, సీసీ టీవీలతో ట్రాఫిక్ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

**-పీటీసీ నల్లగొండ**

------------------------------------

## SISF–2026:

సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం కొల్లూరులోని 'గాడియం ఇంటర్నేషనల్ స్కూల్'లో ఈనెల 19 నుంచి 23 వరకు "సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ SISF–2026" జరుగుతుంది. ఎంట్రెన్స్, ఎగ్జిట్ మార్గాలు, సైనేజీ, ఎగ్జిబిట్ల స్టాల్స్, విద్యుత్ కనెక్షన్లు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పరిశీలించారు. పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.... దక్షిణ భారత్ నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరు కానున్న నేపథ్యంలో లోటుపాట్లకు తావు లేకుండా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. అధిక సంఖ్యలో విద్యార్థులుండే కార్యక్రమం కావడంతో ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని, అన్ని వేళలా అప్రమత్తంగా ఉండాలన్నారు.

**-పీటీసీ, సంగారెడ్డి**

--------------------------

**ధరణి స్కాం:**

ధరణి, భూభారతి పోర్టల్ లో లొసుగులను ఆసరాగా చేసుకొని జనగామ, యాదాద్రి జిల్లాల్లో 1080 రిజిస్ట్రేషన్ చలాన్ల సొమ్ము మొత్తం 3.90 కోట్ల రూపాయిలను కాజేసిన కేసులో

జనగామ పోలీస్ లు 15 మందిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో 24 మంది పై కేసు నమోదు కాగా 9 మంది పరారిలో ఉన్నట్లు వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ *ప్రీత్ సింగ్* తెలిపారు. పసునూరి బసవరాజు, జెల్లా పాండు, మహేశ్వరం గణేష్ అనే ముగ్గురు ముఠాగా ఏర్పడి... మీసేవ కంప్యూటర్ సెంటర్ల నిర్వాహకులకు 20 నుంచి 30 శాతం కమిషన్ ఇస్తూ చలాన్ డబ్బు దారి మళ్లించినట్లు తెలిపారు. నిందితుల నుంచి 63.19 లక్షలు నగదు, ఒక కోటి రూపాయల విలువైన ఆస్తి పత్రాలు, ఒక కారు, రెండు లాప్టాప్ లు, ఐదు డెస్క్ టాప్ కంప్యూటర్లు, 17 సెల్ ఫోన్ ల ను స్వాధీనం చేసుకున్నారు.

**-పిటిసి, జనగామ**

--------------------------

<u>వాతావరణం:</u>

రాష్ట్రంలో చలి తీవ్రత క్రమంగా తగ్గుతోంది. రాత్రి వేళల్లో చలి తీవ్రత కొంత ఉన్నప్పటికీ, పగటి పూట మాత్రం వేడి వాతావరణం కొనసాగుతుంది. హైదరాబాద్‌తో పాటు పశ్చిమ తెలంగాణ జిల్లాలలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 12 నుండి 14 డిగ్రీల మధ్య నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. పగటి పూట ఎండ తీవ్రత పెరిగి గరిష్ట ఉష్ణోగ్రతలు 30 డిగ్రీల వరకు చేరుకోవచ్చని... గాలిలో తేమ శాతం తగ్గడం వల్ల పగటిపూట పూర్తి పొడి వాతావరణం నెలకొంటుందని అంచనా వేస్తున్నారు.

**-డెస్క్/ఎడిటర్**

---------------------

**చలి**

ఆసిఫాబాద్ జిల్లాలో గత మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు కాస్త పెరుగుతుండగా గత రాత్రి అత్యల్పంగా సిర్పూర్(యు) లో 11.3 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. 11 మండలాల్లో 15 డిగ్రీల కంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదు కాగా యెల్లో అలర్ట్ కొనసాగుతోంది.

**-పీటీసీ, ఆసిఫాబాద్**

---------------------------

నష్ట నివేదిక:

మొంథా తుపాన్ ప్రభావంతో హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో జరిగిన నష్టాలను క్షేత్రస్థాయిలో అంతర్ శాఖల కేంద్ర అధికారుల బృందం పరిశీలించింది. సమగ్ర నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ గయా ప్రసాద్ తెలిపారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం ఐడీఓసీ భవనంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించిన బృందం, సహాయక, పునరుద్ధరణ పనులపై అధికారులు ఇచ్చిన వివరాలను తీసుకుంది.

**-పీటీసీ, వరంగల్**

--------------------------

అరైవ్-అలైవ్ :

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా... రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "అరైవ్-అలైవ్" కార్యక్రమాన్ని ఆసిఫాబాద్ జిల్లాలో నిర్వహిస్తున్నారు. ఈ నెల 27 వరకు నిర్వహించే ఈ కార్యక్రమాలను ఉద్దేశించి జిల్లా ఎస్పీ నితిక పంత్ మాట్లాడుతూ... భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ప్రజల రక్షణ, భద్రతే పోలీస్ శాఖ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా జిల్లావ్యాప్తంగా అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.

**-పిటిసి, ఆసిఫాబాద్**

---------------------------

అరైవ్-అలైవ్ :

ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో ఆర్టీసీ డ్రైవర్ల పాత్ర కీలకమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. అరైవ్..అలైవ్" కార్యక్రమంలో భాగంగా వరంగల్ ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో హనుమకొండ సిటీ డిపోలో ఆర్టీసీ ఉద్యోగులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకోవాల్సిన ముందస్తూ జాగ్రత్త చర్యలతో పాటు పాటించాల్సిన ట్రాఫిక్ నిబంధనలను ఆర్టీసీ ఉద్యోగులకు వివరించారు. అనంతరం ప్రమాదాలు లేకుండా విధులు నిర్వహించిన ఆర్టీసీ డ్రైవర్లను పోలీస్ కమిషనర్ సత్కరించారు.

**-పీటీసీ, వరంగల్**

------------------------------

**స్టేషన్ ఘన్పూర్-ఓటర్ల జాబితా:**

మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీకి సంబంధించిన ఫైనల్ ఓటర్ల జాబితాను మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ ప్రదర్శించారు. మొత్తం 18 వార్డులలో 18 వేల 550 మంది ఓటర్లు ఉన్నారు. వార్డుకు రెండు చొప్పున మొత్తం 36 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. ఇప్పటికే వార్డు రిజర్వేషన్లను ప్రకటించారు.

**-పిటిసి, జనగామ**

------------------------

**అల్లంపూరు పురపాలిక:**

జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూరు పురపాలిక ఓటరు తుది జాబితా విడుదలైంది. దీంతో ప్రధాన పార్టీలోని ఆశావాహులతో పాటు స్వాతంత్రులు ఎన్నికలలో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. అధికారులు రిజర్వేషన్లకు సంబంధించిన ప్రక్రియ పూర్తి చేశారు.

పురపాలిక ఏర్పడిన తర్వాత ఇది రెండో ఎన్నిక కాగా, పట్టణంలో మొత్తం పది వార్డులకు 20 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు.

**-పీటీసీ, గద్వాల**

-------------------------

జోగులంబ ఆలయం:

జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్ జోగులాంబా ఆలయాన్ని ఈ రోజు మధ్యాహ్నం ఒంటి గంట నుండి సాయంత్రం ఆరున్నర గంటల వరకు మూసివేస్తున్నట్లు ఆలయ ఈవో దీప్తి తెలిపారు. తిరిగి సాయంత్రం 6:30 గంటల తర్వాత భక్తులు యధావిధిగా దర్శనం ఉంటుందన్నారు.

**-పీటీసీ, గద్వాల**

-------------------------